

## మహాశివరాత్రి భారతీయులకు ఎంతో ప్రాముఖ్యమైన రోజు: ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

కూకట్ పల్లి : మార్చి 8(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం వసంతనగర్ లోని శ్రీ విశ్వనాథ స్వామి ఆలయం, కే పీ హెచ్ 6వ ఫేజ్ , బతుకమ్మ కుంట ప్రాంగణంలోని శ్రీ విజయ దుర్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం మహా శివరాత్రిని పురస్కరించుకొని శుక్రవారం ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహాశివరాత్రి భారతీయులకు ఎంతో ప్రాముఖ్యత కలిగిన రోజని ఇలాంటి పర్వదినాన ఆ శివుడు ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగును నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఉగ్రీకళాకాలలో మహిళ దినోత్సవం.



## ఇబ్రహింపట్నం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతరాతీయ మహిళ దినోత్సవం

ఇబ్రహీంపట్నం: మార్చి8 (వాయిస్ టుడే) స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇబ్రహింపట్నంలో అంతరాతీయ మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా" కె. ప్రభు మాట్లాడుతూ నేటి అధునిక ప్రపంచంలో మహిళలు, పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణించడం, సాంఘిక, ఆర్థిక, రాజకీయ నిర్ణయాలలో స్త్రీల భాగసామ్యం పెరగడం మహిళ సమత్వానికి నిదర్శనమన్నారు. నేటి మహిళలు అన్నిరంగాలలో సాధిస్తున్న విజయాలను స్ఫూర్తిగా తీసుకొని, ప్రస్తుత విద్యార్థినులు అన్ని రంగాల్లో ముందుండి సమాజం, దేశాభివృద్ధిలో భాగస్వాములు అవ్వాలని సూచించారు. మహిళలను గౌరవించడం భారతీయ సంస్కృతి, సంప్రదాయంగా భావించి మహిళ అధ్యాపక మరియు అధ్యాపకత సిబ్బందిని శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల మహిళ సాధికారత విభాగం నిర్వహించగా అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, పాల్గోన్నారు.

## ఉద్యోగులపై హరీష్ రావు మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాం

### జీవో 317 ఉపాధ్యాయ ఉద్యోగ సంఘం

సికింద్రాబాద్, మార్చ్ 08 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉద్యోగులపై హరీష్ రావు చేసిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని జీవో 317 ఉపాధ్యాయ ఉద్యోగ సంఘం పేర్కొంది. ఇటువంటి మాటలు అభ్యంతకరం ఆక్షేపనీయమంది. ఈ మేరకు సంఘం అధ్యక్షులు విజయకుమార్, ప్రధాన కార్యదర్శి దత్తాద్రి, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు శుక్రవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఉద్యోగస్తులు ఏసీ రూములలో కూర్చొని జీతాలు తీసుకుంటారని ఓ మీటింగ్లో హరీష్ రావు మాట్లాడడం సరికాదన్నారు. నెల నెల పని చేసి తీసుకునే జీతాలకు సంక్షేమ పథకాలతో ముడిపెట్టడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. దేశానికి అన్నం పెట్టే రైతులకు రైతుబంధు ఇస్తే తప్పు లేదని, రైతులకు రైతుబంధు ఇవ్వకుండా ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నారని హరీష్ రావు చేసిన వాక్యాలు తీవ్ర ఆక్షేపణీయమన్నారు. సంక్షేమ పథకాలు వేరు.. నెల జీతం తీసుకునే ఉద్యోగులు వేరే అనే విషయం హరీష్ రావు మరిచారా అని ప్రశ్నించారు. వేతనాలు తీసుకునే ఉద్యోగులకు సంక్షేమ పథకాలతో ముడి పెట్టడం ఎంతవరకు సబబు హరీష్ రావు కే తెలియాలన్నారు. ప్రభుత్వం ఇచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్ళేది ఉద్యోగులు ఉపాధ్యాయులే అనే విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ కోసం సకల జనుల సమ్మెలో పాల్గొని పోరాటాలు జరిపి తెలంగాణ తేవడంలో కీలకంగా మారిన ఉద్యోగుల పట్ల ఈ విధంగా మాట్లాడడం సరికాదన్నారు.



## శివయ్యను దర్శించుకున్న జక్కుల మహేశ్వర్ రెడ్డి

### జక్కుల మహేశ్వర్ రెడ్డిని సన్మానిస్తున్న అరుణ్ యాదవ్

కంటోన్మెంట్, మార్చ్ 8 (వాయిస్ టుడే ప్రతినిధి) మహాశివరాత్రి సందర్భంగా న్యూ బోయినపల్లిలోని 400 సంవత్సరాల చరిత్ర గల శివాలయంలో శివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో కళ్యాణంలో పాల్గొన్నారు సాయంకాలం భక్తులు ఆలయానికి చేరుకొనిఉపవాస దీక్షను విరమించారు ఈ సందర్భంగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి ఆలయానికి హాజరై ప్రత్యేక పూజలు చేసి ఉపవాసా దీక్షను విరమించారు అనంతరం వారు మాట్లాడుతూ అందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని కోరారు ఈ సందర్భంగా అందరికీ శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు శ్రీ గణేష్, గజ్జల నాగేష్, బోయిన్పల్లి ఎస్సై శివ శంకర్ ,మాధవరెడ్డి, అరుణ్ యాదవ్ ,వేణుగోపాల్ ముదిరాజ్, అశోక్ కుమార్ ముదిరాజ్, అశోక్ యాదవ్, కట్టెల మంది కుమార్, హరి, తదితరులు హాజరై ఆలయంలోని శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ముఖ్య అతిథులకు దేవాలయ కమిటీ కుటుంబ సభ్యులు రాధాకృష్ణ, శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో బోయినపల్లికి చెందిన మహిళలు భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ

## నంది వనపర్తి నందీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

### ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



ఇబ్రహీంపట్నం: మార్చి8 (వాయిస్ టుడే) నియోజకవర్గములో శివ నామస్మరణాలతో మార్మోగిన దేవాలయాలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. యాచారం మండలం నందివనపర్తి గ్రామంలో శుక్రవారం నందీశ్వర ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా విచ్చేసిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి నందీశ్వర ఆలయంలో శివుని ప్రతిరూపమైన లింగానికి పాలాభిషేకం చేసి, ప్రత్యేక పూజ నిర్వహించడం జరిగింది.

జిల్లాలో పురాతన శైవ క్షేత్రాలు ఒకటైన ఆలయం నంది వనపర్తి నందీశ్వరాలయం. ఇక్కడకు వచ్చే భక్తులు శివనామ స్మరణతో దైవ ముగ్ధులవుతారు. ఈ దేవాలయంలో ప్రతిరోజు ప్రత్యేక పూజలు చేయడం జరుగుతుంది. మహా శివరాత్రి పర్వదినాన భక్తులు బారులు తీరారు. మండల నలుమూలల నుంచి వచ్చి, ఆ రోజంతా శివుని సన్నిధిలో ఉపవాస దీక్షతో గడపడం జరుగుతుంది. ఉదయం నుంచి భక్తులు తండోపతండాలుగా వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి గత కొన్ని సంవత్సరాల క్రితమే విరాళం ఇవ్వడం జరిగిందని, ఇప్పుడు తాను అధికారంలోకి రావడం ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. నందీశ్వర ఆలయం భూములు అన్యాక్రాంతమయ్యాయని గ్రామ ప్రజలు తెలపడం జరిగిందన్నారు. ఇట్టి భూములను అక్రమార్కుల నుంచి కాపాడి గుడికి అప్పజెప్పడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా ఎంతటి వారైనా ఆలయ భూములను ఆక్రమించడం అనేది సరైన పని కాదని, ఇలాంటి దుశ్చర్యలు పాల్పడ్డ వారిపై తప్పకుండా కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. భవిష్యత్తులో నంది వనపర్తిలో మాత్రమే కాకుండా నియోజకవర్గంలోని ఏ గ్రామంలోనైనా ఆలయ భూములు అక్రమంగా అక్రమార్కులు ఆక్రమించుకున్నారో వాటన్నింటిని జప్తు చేయడం జరుగుతుందని, త్వరలోనే అధికారులను కలిసి ఈ భూములపై చర్యలు తీసుకునేలా మాట్లాడుతామని తెలిపారు. పరమశివని కృపతో అందరికి మేలు జరుగాలని కోరుచున్నాను. ఉపవాస దీక్షలతో, జాగరణతో శివ నామ స్మరణతో సర్వత్రా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందని, అందరి కోరికలు నెరవేరాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గము అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాచర్ల వెంకటేష్, మస్కు నరసింహ, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## దండుగుల జన్మదిన సందర్భంగా రక్తదానం నిర్వహించిన కార్యకర్తలు




కంటోన్మెంట్, మార్చి 8 (వాయిస్ టుడే ప్రతినిధి) కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుందని, టిపిసిసి సెక్రెటరీ దండుగుల యాదగిరి అన్నారు. శుక్రవారం నాడు ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్లోని తన నివాసంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి, మహిళలు ఘనంగా సన్మానించారు. తదనంతరం దుండగుల యాదగిరి జన్మదినని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు భారీ ఎత్తున జన్మదిన వేడుకలు నిర్వహించారు. దండుగుల యాదగిరి జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు డివిజన్ అధ్యక్షుడు కావేటి మల్లికార్జున యాదవ్, భరత్ రమణ, సయ్యద్ సందీప్ సుభాన్స్, దినేష్ అశోక్ నర్సింగ్ రావు లతో పాటు సుమారుగా వందమందికి పైగా రక్తదానం చేశామని డివిజన అధ్యక్షుడు మల్లికార్జున యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శశికళ, సందీప్, అంజి, విజయలక్ష్మి, జ్యోతి, శ్రావణి, అస్లం, అంజాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వేణుగోపాల్, అశోక్ ముదిరాజులు



కంటోన్మెంట్, మార్చి 8 (వాయిస్ టుడే ప్రతినిధి) మహాశివరాత్రి సందర్భంగా బోయిన్పల్లి లోనీ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వేణుగోపాల్ ముదిరాజ్, అశోక్ కుమార్ ముదిరాజ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆలయం ఎంతో పవిత్రమైందని వారు తెలియజేశారు కోరిన కోరికలను తీర్చే శివయ్య అని వారు అన్నారు ఈ సందర్భంగా భక్తులందరికీ శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారికి ఘనంగా సత్కరించి శాలువతో సన్మానించారు ఈ కార్యక్రమంలో తదితరులు నాయకులు పాల్గొన్నారు

## రెయిన్ బో విస్టా గేటెడ్ కమ్యూనిటీ లో కేదర్నాథ్ ఆలయాన్ని మరిపంచే విధంగా శివాలయం

కూకట్ పల్లి : మార్చి 8(వాయిస్ టుడే) శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ లోని రెయిన్ బో విస్టా గేటెడ్ కమ్యూనిటీ రాక్ గార్డెన్ అద్యకుడు మధుసూదన్ రెడ్డి సొసైటీ సభ్యుల ఆధ్వర్యంలో కేదర్నాథ్ దేవాలయాన్ని మరిపంచే విధంగా అదే సెటప్ ని ఏర్పాటు చేసారు ఈ సందర్భంగా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రెయిన్బో విస్తా లో దాదాపు పది వేల మంది నివసించే కమ్యూనిటీ లో ఇలాంటి సెటప్ వేయడం నిజంగా కేదరీ నాథ్ పోయినంత ఆనందంగా ఉందంటుదని అన్ని రాష్ట్రాల ప్రజలు ఇక్కడ నివసిస్తున్నారని ,అందరూ కేదరీనాథ్ వెళ్ళలేరనే భావం తో అదే సెటప్ ఇక్కడ వేయించడం తో అందరూ పూజా కార్యక్రమాల్లో పాల్గొని శివునికి అభిషేకం, బాస్మారథి, వేద పారాయణం చేస్తూ తరించిపోతున్నారన్నారు. గేటెడ్ కమ్యూనిటీ లో ప్రతి పండుగను అందరూ కలిసి ఒక కుటుంబం లాగా జరుపుకోవడం ఆనందంగా ఉంటుందని తెలిపారు.



## లక్ష మంది మహిళలచే ఈనెల 12న రాష్ట్ర స్థాయి మహిళా సదస్సు



హైదరాబాద్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 12 తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో దాదాపు లక్ష మంది స్వయం సహాయక బృందాల మహిళలచే రాష్ట్ర మహిళా సదస్సును నిర్వహించనున్నామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలియ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న మహిళా సదస్సు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. డీజీపీ రవీ గుప్తా, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, రోడ్లు, భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీనివాస రాజు, హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, సమాచార శాఖ స్పెషల్ కమీషనర్ హనుమంత రావు తదితర అధికారులు ఈ టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. లక్ష మంది మహిళలచే ఈ నెల 12 తేదీన నిర్వహించే రాష్ట్ర మహిళా సదస్సులో రాష్ట్ర ముఖ్య మంత్రి ఏ. రేవంత్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరవుతారని సి.ఎస్ తెలిపారు. ఈ సదస్సులో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహిళ స్వయం సహాయక బృందాల సభ్యులు పాల్గొనే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్ లో చేసే ఏర్పాట్లు, పార్కింగ్, హాజరయ్యే మహిళలకు తగు ఏర్పాట్లపై ఈ టెలి కాన్ఫరెన్స్ లో శాంతి కుమారి సమీక్షించారు.

## బీజేపీలోకి జలగం!

### ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా వెంకట్రావ్ పోటీకి కాషాయ పార్టీ యోచన

### కిరణ్‌కుమార్‌రెడ్డి ద్వారా యత్నం

### జలగం కోసం రంగంలోకి మాజీ సీఎం

### సీతారానాయక్‌కు కిషన్ రెడ్డి ఆహ్వానం



హైదరాబాద్, వరంగల్, మార్చి 8 : లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో అత్యధిక సీట్లు సాధించాలనే లక్ష్యంతో బీజేపీ నాయకత్వం తీవ్ర కసరత్తు చేస్తోంది. ఇతర పార్టీలకు చెందిన కీలక నేతలను కాషాయ దళంలోకి చేర్చుకునే ప్రయత్నాలు వేగవంతం చేసింది. ఇందులో భాగంగా కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు, బీఆర్ఎస్ నేత సీతారాంనాయక్ త్వరలో బీజేపీలో చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఖమ్మం జిల్లాలో పార్టీ బలోపేతంపై దృష్టిపెట్టిన బీజేపీ.. లోక్‌సభ ఎన్నికల్లో ఖమ్మం నుంచి జలగం వెంకట్రావును బరిలోకి దించాలని భావిస్తుంది. ఇందుకు సంబంధించి ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి.. జలగం వెంకట్రావుతో సమావేశమై చర్చలు జరిపినట్టు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. వెంకట్రావు చేరికపై ఒకటి రెండు రోజుల్లో స్పష్టత వస్తుందని సమాచారం. మరోవైపు, బీఆర్ఎస్ సీనియర్ నేత ఆజ్మీరా సీతారాంనాయక్ బీజేపీలో చేరడం ఖాయమైంది. శుక్రవారం హనుమకొండలోని సీతారాంనాయక్ ఇంటికెళ్లిన కిషన్‌రెడ్డి.. బీజేపీలోకి రావాలని ఆయన్ను ఆహ్వానించారు. 2014లో బీఆర్ఎస్ తరఫున మహబూబాబాద్ ఎంపీగా గెలిచిన సీతారాంనాయక్‌కు 2019లో పార్టీ టికెట్ నిరాకరించింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ములుగు టికెట్ కేటాయించాలని సీతారాం కోరినా.. నిరాశే మిగిలింది. తాజాగా.. మహబూబాబాద్ ఎంపీ టికెట్‌ను సిటింగ్ ఎంపీ మాలోతు కవితకే బీఆర్ఎస్ కేటాయించింది. దీంతో తీవ్ర నిరాశకు గురైన సీతారాంనాయక్ బీజేపీలో చేరనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో కిషన్‌రెడ్డి ఆయన్ను స్వయంగా కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే, ఈ విషయమై సీతారాం మాట్లాడుతూ.. బీఆర్ఎసలో అనేక అవమానాలు ఎదుర్కొన్నానని, కనీసం గౌరవం లేని చోట ఎలా ఉండగలమని ప్రశ్నించారు. కార్యకర్తలతో చర్చించిన తర్వాత బీజేపీలో చేరికపై స్పష్టత ఇస్తానని చెప్పారు. స్పష్టం చేశారు.

## 11 నుంచి యాదగిరీశుడి వార్షిక బ్రహ్మోత్సవాలు

యాదగిరిగుట్ట, మార్చి8: అఖిలాంధకోటి బ్రహ్మాండనాయకుడు స్వయంభూ పాంచనారసింహుడు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వార్షిక తిరుకల్యాణోత్సవ బ్రహ్మోత్సవాలు ఈ నెల 11వ తేదీ నుంచి 21వ తేదీ వరకు శ్రీవైష్ణవ పాంచరాత్రాగమ శాస్త్రరీతిలో వైభవంగా నిర్వహించనున్నారు. ప్రధానాలయ ఉద్ఘాటన తర్వాత రెండో వార్షిక బ్రహ్మోత్సవాలు. ప్రతీ ఏడాదీ ఫాల్గుణ శుద్ధ పాడ్యమి నుంచి ఫాల్గుణ శుద్ధ ఏకాదశి వరకు 11 రోజుల పాటు వార్షిక తిరుకల్యాణోత్సవ బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఈ నెల 17న స్వామి, అమ్మవార్ల ఎదుర్కోలు మహోత్సవం, 18న బ్రహ్మోత్సవ తిరుకల్యాణోత్సవం, 19న దివ్యవిమాన రథోత్సవ పర్వాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. 20న మహాపూర్ణాహుతి, చక్రతీర్థ స్నానం, 21వ తేదీన అష్టోత్తర శతఘటాభిషేకం, పండిత సన్మానంతో వార్షిక తిరుకల్యాణోత్సవ బ్రహ్మోత్సవాలు పరిసమాప్తం కానున్నాయి.ఈ నెల 11 నుంచి 21 వరకు కొనసాగనున్న వార్షిక తిరుకల్యాణోత్సవ బ్రహ్మోత్సవాల్లో భాగంగా 11రోజుల పాటు స్వామివారి నిత్య, మొక్కు కల్యాణాలు, బ్రహ్మోత్సవాలు, సుదర్శన నారసింహ హవన పూజలను నిలిపివేయనున్నారు.